ప్రజాశక్తి

Vol. 2, no. 5

(Jan. 6, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 5

(Jan. 6, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

తెలంగాణాకు వెళ్ళిన రాయబారవర్గ సభ్యుని విడుదల

బెజవాడ, జనవరి 5

బందరునుండి తెలంగాణాకు వెళ్ళిన రాయబారవర్గ సభ్యులను దేశముఖ్ రౌడీలు పీడించడం, ఆ తరువాత నైజాం పోలీసులు అరెస్టుచేయడం పాఠకులకు తెలుసు. వీరిలో మొదట మస్తానును, తరువాత గోవాడ విశ్వనాధరావుగారిని ఇదివరకే విడుదలచేశారు.

మూడవ వారైన తోగాముల రామారావుగారిని నల్లగొండ జైలునుండి రాత్రి 12 గంటలకు విడుదలచేసి, బ్రిటిష్ ఇండియా సరిహద్దువద్ద వదిలిపెట్టారు.

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 6—1—47 సోమవారం [సంచిక 5

రంగూన్‌లో విద్యార్థులసమ్మె

మిలిటరీని తొలగించనందుకు

రంగూన్, జనవరి

రంగూన్ యూనివర్సిటీలోవున్న మిలిటరీ దళా[...] పూర్తిగా తొలగించవలని విద్యార్థుల చాలసార్లు [...] ర్థాన్ని కోరారు. కాని, ప్రభుత్వం కదలనందున జన[...] 15 నుంచి 31 వరకు సమ్మెచేయాలని విద్యార్థి సం[...] తీర్మానించింది.

నిర్బంధ గ్రూపింగుకు వర్కింగ్‌కమిటీ ఆమోద[ం]

నాయకుల ఉల్టాసిదా!

ఢిల్లీ, జనవరి 5

ఈవేళ జరుగబోవు అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశంలో క్రింది తీర్మానం వర్కింగ్‌కమిటీ ప్రవేశ పెడుతుంది:

"నవంబరు నెలాఖరున మీరట్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశం తర్వాత జరిగిన ఘటనలను, 1946 డిసెంబరు 6వ తేదీన బ్రిటిష్‌ప్రభుత్వం చేసిన ప్రకటనను, డిసెంబరు 22న కాంగ్రెసు వర్కింగ్‌కమిటీచేసిన ప్రకటనను జాగ్రత్తగా పరిశీలించి అఖిలభారత కాంగ్రెసుకమిటీ కాంగ్రెసువాదులకు యీక్రిందివిధంగా సలహానిస్తూంది.

"1946 డిసెంబరు 22వ తేదీన వర్కింగ్ కమిటీ చేసిన ప్రకటనను అఖిలభారత కాంగ్రెసుకమిటీ ఆమోదిస్తూంది. అందులోని అభిప్రాయాల నంగీకరిస్తూంది.

"ఏవిషయాన్నైనా నిర్వచించడంలో తగాయిదా వస్తే ఫెడరల్‌కోర్టు ముందు వుంచడానికి కాంగ్రెసు ఎప్పుడూ సిద్ధంగానే వుంది. కాని, బ్రిటిష్ ప్రభుత్వం ఈమధ్య చేసిన ప్రకటనల ఫలితంగా ఫెడరల్‌కోర్టు నిర్ణయానికిపెట్టడం, మంచిదీకాదు; లాభమూ లేదు. రెండుపార్టీలవారూ ఆకోర్టునిర్ణయాలకు ఒప్పందపడేటట్లయితేనే కోర్టు ముందు పెట్టవలసివుంటుంది.

"స్వతంత్రభారతదేశానికి తయారుచేయబడే రాజ్యాంగం సాధ్యమైనంత ఎక్కువమంది ప్రజల సమ్మతిని పొందాలని, అది ప్రజలచేతనే తయారు చేయబడాలని యీకమిటీ దృఢంగానమ్ముతూంది. పైవారెవరూ ఆవిషయంలోకలగజేసుకోకూడదు. ఏరాష్ట్రం మీదగాని, రాష్ట్ర భాగంమీదగాని, మరొక రాష్ట్రంయొక్క ఒత్తిడివుండడానికి వీలు లేదు.

1946 మే 16 న బ్రిటిష్ మంత్రులు ప్రకటించిన ప్రణాళిక, 1946 డిసెంబరు 6 న బ్రిటిష్ ప్రభుత్వం చేసిన నిర్వచనము, కొన్ని రాష్ట్రాలకు (ముఖ్యంగా అస్సాం, సరిహద్దు రాష్ట్రాలకు) ఇబ్బంది కలిగిస్తూందని అఖిలభారత కాంగ్రెసుకమిటీ ఎరుగును. ఆయా ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా వారిని కాంగ్రెసు నిర్బంధించదు. బ్రిటిష్‌ప్రభుత్వం కూడా నిర్బంధించకూడదనే సిద్ధాంతాన్ని ఒప్పుకుంది

"స్వతంత్ర భారతదేశ రాజ్యాంగాన్ని తయారుచేసే కార్యక్రమాన్ని రాజ్యాంగసభ కొనసాగించవలసిందేనని అఖిలభారత కాంగ్రెస్ కమిటీ యొక్క అభిప్రాయం, ఇందుకన్నిపార్టీలూ సహకరించాలి. అనేక నిర్వచనాలవల్ల వచ్చిన చిక్కుల్ని తొలగించాలి. కాబట్టి, గ్రూపులకుసంబంధించిన కార్యవిధానంలో బ్రిటిష్‌ప్రభుత్వంచేసిననిర్వచనంప్రకారమే పనిచేయవలసిందని సలహా ఇస్తూంది. కాని, ఒక్క విషయంమాత్రం స్పష్టంగా గుర్తుంచుకోవాలి. దీనివలన ఏ రాష్ట్రాన్నీ నిర్బంధానికి లోబడమన్నట్లుకాదు. పంజాబులోని శిక్కుల హక్కులకు భంగం కలుగకూడదు. ఒక రాష్ట్రంమీదగాని, రాష్ట్రంలోని కొంతభాగంమీదగాని ఆవిధంగా నిర్బంధం వచ్చేవక్షంలో వారు తమ ప్రజాభీష్టాన్ని రక్షించుకొనేందుకు అవసరమని తోచిన విధంగా చర్యతీసుకునేందుకు అధికారముంది. ముందుముందు పరిస్థితులలో వచ్చేమార్పుల్ని పట్టి కార్యక్రమం వేసుకోవలసివుంటుంది గనుక, పరిస్థితుల్నిపట్టి వ్యవహరించవలసిందని అఖిలభారత కాంగ్రెసుకమిటీ వర్కింగ్ కమిటీకి సలహా యిస్తూంది. అలా వ్యవహరించేటప్పుడు రాష్ట్రీయ స్వాతంత్ర్య సిద్ధాంతాన్ని మనసులో వుంచుకోవాలి."

భయం, అనుమానం పోవాలి

ప్రార్థన సభలో గాంధీజీ

చండీపూర్, జనవరి 3

నేడు గాంధీజీ మకాంచేస్తున్న చండీపూర్ శ్రీరామ్‌పూర్‌కు దక్షిణంగా 3 మైళ్ళలో వుంది. ఇక్కడ శరణార్థులకు ఒక సత్రం వేయబడింది. అందులో అప్పుడు 45 గురు మాత్రమే వున్నారు. ఇక్కడ గాంధీజీ సూచన ప్రకారం ఒక శాంతి సంఘం పని చేస్తూంది. ఇక్కడ వుండే నాలుగు రోజుల్లోనూ గాంధీజీ చుట్టుప్రక్కల గ్రామాలు చూచి రాదలచారు.

నిన్న సాయంకాలం ప్రార్థనా సభలో ఇలా చెప్పారు:

"నేను రెండు మతాలవారిమధ్య సామరస్యం కలుగజేయడానికి వచ్చానేగాని, ఒకరిమీద ఒకరిని రెచ్చగొట్టడానికి కాదు. హిందూ-ముస్లిం ప్రజల హృదయాలనుంచి భయం — అనుమానం తొలగినప్పుడే ఐకమత్యం పొసగుతుంది."

గ్రామాల పరిస్థితుల్ని గురించి చెబుతూ గాంధీజీ యిలాఅన్నారు:

"మనదేశంలో ధనికులు మరింత ధనవంతులుగను, బీదవారు మరింత బీదలుగనూ అవుతున్నారు. ధనిక బీద భేదం ప్రకృతి సిద్ధంకాదు. సమానత్వం, సోదరత్వం సంఘానికి పునాదులుగా వుండేటట్లు మనం సమాజస్థితిని మార్చుకోవాలి. భవిష్యద్భారతదేశంలో లోపాలులేని ప్రభుత్వం స్థాపించబడాలని నేను దేవుని ప్రార్థిస్తున్నాను."

ఆమోదించడానికి కారణం

(మా విలేఖరి)

ఢిల్లీ, జనవరి 4

గ్రూపింగు విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం ముస్లింలీగును బలపరచినందుకు కారాలు మిరియాలు నూరిన పటేల్ వర్గంకూడా, దాన్ని ఆమోదించడమే ఉత్తమమని భావిస్తున్నారు. అలా ఆమోదించకపోతే, బ్రిటిష్ ప్రణాళికనే వ్యతిరేకిస్తున్నట్లు ప్రభుత్వం భావిస్తుందనీ, తాత్కాలిక ప్రభుత్వంనుంచికూడా రాజీనామా పెట్టేటట్లు బలవంతపరుస్తుందనీ, భావిస్తున్నారు. అప్పుడు కాంగ్రెసు మంత్రివర్గాలనుంచి రాజీనామా పెట్టి సత్యాగ్రహానికి దేశాన్ని తయారుచేయాలి. ఇందుకనుకూలంగా నాయకులు ఎవరూలేరు.

గ్రూపుల్లో చేరితే బయటపడ్డం కష్టం

సరిహద్దు స్పీకరు ప్రకటన

లాహోరు, జనవరి 4

సరిహద్దురాష్ట్ర అసెంబ్లీ స్పీకరు అల్లా నవాజ్‌ఖాన్ పత్రికా విలేఖరులతో యిలా చెప్పారు.

"నిర్బంధ గ్రూపింగుకు అంగీకరిసే

ప్రజా ప్రతినిధులకు అఖండవిజయం

ఫ్రెంచి ఇండియాఅసెంబ్లీ ఎన్నికలు

పుదుచ్చేరి, జనవరి 4

ఫ్రెంచి ఇండియా జాతీయ ప్రజాపక్ష సంఘటన(నేషనల్ డెమాక్రటిక్‌ఫ్రంటు)కి సెంబరు 15 వ తేదీన జరిగిన శాసనసభ ఎన్నికలలో అఖండ విజయం సాధించింది. మొత్తం 44 స్థానాలలో 32 స్థానాలు దీనికి లభించాయి. కమ్యూనిస్టులు తదితర అభ్యుదయ కాములు ఈ సంస్థను బలపరిచారు. పుదుచ్చేరికి ప్రత్యేకించబడిన 22 స్థానాలు, యానాంలో 2 స్థానాలు ఈసంస్థకే వచ్చాయి. కరైకల్, మాహీ, చంద్రనగర్ నియోజకవర్గాల్లో 8 స్థానాలొచ్చాయి.

జనవరి 6 న పుదుచ్చేరిలో కొత్త శాసన సభ సమావేశమవుతుంది

సత్యాగ్రహానికై

గోవాలో 19 గురి అరెస్టు

మార్గోవా, జనవరి 28

పౌరసత్వ హక్కులకై సాగుతూన్న వుద్యమం సందర్భంలో నేడు నవగోవా, కార్మెలిమ్‌లలో మొత్తం 19 గురు అరెస్టు చేయబడ్డారు. ప్రతినెల 8, 18, 28 తేదీలలో గోవాలో ఈ వుద్యమం నడపబడుతూంది.

గోవాలోని అన్నితరగతుల ప్రజలలోనూ సత్యాగ్రహోద్యమాన్ని వ్యాపింపచేయడానికై మారుమూలల్లోకూడా సభలు జరుగుతున్నాయి.

ఎన్నికల రోజున శ్రీనగర్‌లో హర్తాళ్

శ్రీనగర్, జనవరి 4

నేడు జమ్మూ, కాశ్మీర్ స్టేట్ అసెంబ్లీకి సంస్థానం అంతటా ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 40 స్థానాలలో 20 స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజలలో హెచ్చు పలుకుబడిగల జాతీయమహాసభ ఎన్నికలను బహిష్కరించింది. దానికి దగ్గరలోవుండే నవజవాన్‌సభయొక్క ప్రతినిధి తన పోటీని వుపసంహరించుకొన్నాడు. వోటర్లను పోలీసులు భయపెడుతున్నారని ప్రకటించారు.

జాతీయ మహాసభ నేడు హర్తాళ్‌చేయవలసిందని ప్రకటించింది. బస్సు, లారీలు ఓటర్లను తీసుకు వెళ్ళడానికి ఇవ్వవలదని వారి వారి సంఘాలు హెచ్చరించాయి. నేడు శ్రీనగర్‌లో హర్తాళ్‌జరిగింది. నల్లజెండాలు రోడ్డుమీద వందలకొలది గుచ్చారు.

నగరంఅంతా మిలిటరీ కావలాకాస్తూంది.

బర్మా నాయకుని లండన్‌ప్రయాణం

కలకత్తా, జనవరి 2

జనరల్ ఆంగ్‌సాన్ లండన్ సంప్రతింపులకై వెళుతూ, విమానంలో ఇక్కడ దిగాడు. ఆయన ఇలా చెప్పాడు:

"బర్మా గవర్నరు కార్యనిర్వాహక సంఘాన్ని సర్వాధికారాలుగల తాత్కాలిక ప్రభుత్వంగా మేము మార్చదలచుకున్నాం. ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగబోతున్నాయి. ఆ ఎన్నికలల్లో మా ప్రధాన [...] కలిగిన ప్రజా

నిర్బంధ విధానపు ఓట[మి]

ప్రజల మనోనిబ్బరం సడలలేదు

తెలంగాణాలో దాడుల అనంతర పరిస్థితి

[మా రాజకీయ విలేఖరి]

హైదరాబాద్, జనవరి 3

నైజాం నిరంకుశ ప్రభుత్వం గత రెండు మాసాల నుండి నల్లగొండజిల్లా గ్రామాలపై ఎడతెగని మిలటరీ దాడులు చేయిస్తూ ప్రజలపై రాక్షసకృత్యాలు, తీవ్రమైన హింసాకాండ జరిపింది. దీనియందు ప్రభుత్వ ఉద్దేశమేమి? తన ఉద్దేశాన్ని ప్రభుత్వం సాధింపజాలిందా?

కమ్యూనిస్టులు "విప్లవం" లేవదీశారు గనుక ఇట్టి చర్య తీసికోవలసి వచ్చిందని ప్రభుత్వం ప్రచారం చేసింది. ఇది వట్టి బూటకమని వేరే చెప్పనవసరం లేదు. యదార్థమేమంటే తమ యుద్ధానంతర ప్లాను జయప్రదంగా సాగించుకొనుటకు సామ్రాజ్యవాదులు, సంస్థాన నిరంకుశ పరిపాలకులు సంస్థానాలయందలి ప్రజాఉద్యమాలనుఅణచ ప్రయత్నిస్తున్నారు. అందుకోరకై హైద్రాబాదు ప్రజా ఉద్యమాలకు పురోగాములుగా నున్న ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీ ట్రేడ్ యూనియన్ ఉద్యమాలను అణచుటకు పూనుకొన్నారు.

ఈ దాడి ఒక సంవత్సరం క్రితమే ఆరంభించారు. మొదట కేసులు బెట్టి ప్రజలను కార్యకర్తలను జైళ్ళకుపంపి ఉద్యమాన్ని అణచాలెనని జూచారు. అల్లా సాధ్యంగాకపోతే దేశముఖుల రౌడీలను, రిజర్వుపోలీసులను ఉపయోగించారు. ఇప్పుడు మిలిటరీ దాడులు చేయిస్తున్నారు.

ప్రభుత్వం తన ఉద్దేశాన్ని సాధింపజాలిందా? అనేది రెండో ప్రశ్న.

అధికార్లలో, మిలిటరీలో నిరుత్సాహం

ప్రభుత్వం అపజయం పొందిందని పరిస్థితులు వేనోళ్ళ చాటుచున్నవి — మోపు యుద్ధంద్వారా ఉద్యమాన్ని నామరూపాలు లేకుండా చేస్తామని ప్రగల్భాలు గొట్టిన సివిల్, మిలిటరీ అధికార్లలో నిరుత్సాహం వస్తున్నది. ప్రజలు ఇన్ని హింసాకాండలకూ, దుష్ప్రచారానికీ, గురియౌతున్నప్పటికి గుండె నిబ్బరం గోల్పోలేదు. గట్టిగా ధైర్యంగా ఉన్నారు. నేటివరకు జిల్లాలో ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు పట్టుబడలేదు. ప్రజలు కార్యకర్తలను పట్టీయ నిరాకరించారు. వ్యతిరేకు లెవరైన పట్టిస్తే ఊరుకోమని ప్రజలు చాటుచున్నారు.

"నిర్బంధవిధానాన్ని ఓపికతో ఎదిరించాలి. సంఘాలను మాత్రం ప్రభుత్వం తుడిచిపెట్టలేదు. చివరకు ప్రజలకే విజయం" అనే భావం ప్రజల్లో వసిజేస్తున్నది.

లంచాలిచ్చి దాడులు చేయించినా ఫలితంసున్న

150 మంది దేశముఖులు, పటేలుపట్వారీలు ప్రజావెల్లువకు భయపడి సూర్యాపేట టౌనులో మిలటరీ ఛత్రచ్ఛాయలక్రింద తిష్ఠవేసి కూర్చున్నారు. అధికార్లకు వేలకువేలు లంచాలిచ్చి తమ గ్రామాలమీద దాడి చేయిస్తున్నారు. లంచాలుకూడా దొరుకుచున్నందుకు అధికార్లుసంతోషిస్తున్నారు.

సూర్యాపేట దేశ్ముఖు కుందూరు లక్ష్మీకాంతరావు, పాతసూర్యాపేట దాడివరకు మిలటరీకైన ఖర్చంతా భరించాడు. వందల కొలది బియ్యం బస్తాలు, మిలిటరీ కూర

వెంకటరెడ్డి రు 3000, రాగివపోడు [...] మజ్యారలీ రు 1200, లంచంగా [...]తున్నారు. సూర్యాపేట స్థాని[...] మాక్కెటుదార్లుకూడా దీనిలో భాగ[...]లయ్యారు.

వీరి గ్రామాలపై దాడులు జరిగిన[...] తిరిగి తమ గ్రామాలకు వెళ్ళడై[...] లేదు. ముఖ్యంగా పులిగిల్లలో జరిగి[...] టనలు వీరిని గాభరాపరచుచున్నవి. [...] ప్రజలపై (భువనగిరి తాలూకా) [...] దాడిచేసి ముగ్గుర్ని చంపారు. ప్రజల[...] రక్షణకై ఎదురుదాడిచేశారు. ఒక [...] జమేదారు, (హెడ్ కానిస్టబిల్), [...] పట్వారి, పేష్కారు (హెడ్‌క్లార్క్) [...] సంఘటనలో చచ్చిపోయారు. హెడ్[...]బిల్ శవాన్ని సూర్యాపేటకుతెచ్చారు[...] దృశ్యాన్నిజూచి సూర్యాపేట రిజ[...]సులు పులిగిల్లపై దాడిచేయుటకు [...]చారు. అధికార్లు కాల్చిచంపివేస్తామ[...]రించినా, పోలీసులు వినలేదు. [...] పంపుకోవలసి వచ్చింది. అంతేగా[...] జిల్లానాయకులు, కార్యకర్తలు [...] పోవడం వీరికి సింహస్వప్నంలా[...] ఒక్క కమ్యూనిస్టునుకూడా నల్లగొండ[...] లేకుండాచేసి మిమ్ముల క్షేమంగా [...]లకు పంపిస్తామని తాలూకాదారు హామీ[...]దట అదేమీ జరుగలేదు. వీరిల[...] తరగతికి చెందినవారు, యదార్థపరిస్థి[...] గ్రహిస్తున్నారు. ఈ విధంగా మి[...] ఎంతకాలం కాపాడబడతాం, ప్ర[...] రాజీ జేసికోని ఎందుకు [...]లకు వెళ్ళగూడదని తీవ్రంగా ప్ర[...] కుంటున్నారు. కొందరు పెద్ద దే[...] మాత్రం అధికార్లకిచ్చిన లంచాలను [...] కార్యకర్తల ఇద్దరను గుండాలచే [...] రాబట్టుకో ప్రయత్నిస్తున్నారు.

ప్రభుత్వ కృత్రిమ నాట[కం]

ప్రభుత్వం, అధికార్లద్వారా వెట్టి, [...] పన్నులు, లంచాలకు వ్యతి[...] ప్రచారం చేయించి, యువరా[...] పర్యటన ఏర్పాటుచేసి, తన అపజ[...] కప్పిపుచ్చుకొనుటకై కృత్రిమ నాట[...]చున్నది. తాలూకాదార్లు, తాహసీల్దార్లు [...]లలో పటేలు పట్వారీలను, రైతు[...] సమావేశపరచి, "వెట్టి[...] వద్దు — లంచాలివ్వవద్దు — [...] గొర్రెలు, గుడ్లు ఇవ్వవద్దు. సరియై[...] ఇవ్వనిదే వ్యవసాయ కూలీలపనిచే[...] కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రమహాసభలలో[...] గ్రామస్థులు తమ గ్రామసంఘాలు [...] వచ్చును. వెట్టి, లంచాలు, అక్రమ [...] తీసికున్నవారికి మూడు సంవత్సరాల[...] వేస్తాం" అని ప్రచారం చేస్తున్నారు.

ప్రజల దురవస్థలను తొలగి[...] ప్రభువరేణ్యులు ఒకకమిషన్ నియ[...]ననియు, నిర్బంధంలోఉన్న ప్రజల[...]వులను విడిచిపెట్టుటకు ఆజ్ఞలు ఇచ్చి[...]రనియు, కరపత్రాలు పంచిపెట్టబడు[...] ప్రజలీ ప్రచారం నందుండే [...] బాగా తెలిసికొంటున్నారు. ఇంత[...] ప్రజలు దరఖాస్తులు తీసుకపోతే [...]లచే తన్నించేవారు. వీరికి నేడిట్టి [...] దాక్షిణ్యాలెందుకు కలిగినవి? ఇదం[...] తాము త్యాగాలుచేసి, రక్తాన్ని [...]

ప్రజాశక్తి
1947 జనవరి 5 : సోమవారం

చల్లపల్లి ఎస్టేట్ లంకల్లో రైతులపై నిషేధాజ్ఞలు

భూముల్లో అడుగేపెట్టరాదని కొత్త ఉత్తర్వులు జమీందారుని దురాక్రమణకు పోలీసుమద్దతు

చల్లపల్లి, జనవరి 3

చల్లపల్లి యెస్టేటులోని తిప్పలకట్ట గ్రామ రైతులు 39 మందిపైన నడిమిలంక, పోతరాజుదిబ్బ, పొట్టివానిలంక యను భూములలో ప్రవేశించరాదని 144 సెక్షన్ యిచ్చారు. కివ్వింధపాలెం, పోతవరంలంక, తదితర ...

చల్లపల్లి ఎస్టేట్ రైతులపై 144 సెక్షన్

చల్లపల్లి ఎస్టేటులోని వివిధగ్రామాలకు చెందిన కృష్ణలంకల భూములలోనికి వెళ్ళ రాదని రైతులను నిషేధిస్తూ ప్రభుత్వంవారు 144 వ సెక్షను ప్రయోగించారు. ...

ఈనాం గ్రామాల్లో జిరాయితీ హక్కును రద్దుచేయరాదు

కృష్ణాజిల్లా ఈనాం రైతుమహాసభలో తీర్మానాలు

బెజవాడ, జనవరి 1

"జమీందారీలు, అగ్రహారాలు పుట్టక ముందునుండికూడ రైతు భూమిపై హక్కు కలిగివున్నారు. యినాందారీలు, జమీందారీలు ఒకే వర్గానికి చెందిన దుష్ప్రాంతాలు. ... జమీందారీలతోపాటు ఈనాం దారీ విధానాన్నికూడ రద్దు చేయాలంటూ" ...

వ్యవసాయ ఆదాయంపై పన్ను

మద్రాసుప్రభుత్వం ప్రకటించిన చిత్తు బిల్లు

పన్ను ల రేట్లు

మినహాయింపు

క్రాంతిటీడీ కార్మికులు మొత్తం 23 అరెస్టులు

వేటపాలెం, జనవరి 3

వేటపాలెంలో క్రాంతిటీడీ ఫ్యాక్టరీ ...

కార్మికుల అరెస్టుకు ప్రజల అసమ్మతి

హిందూ - ముస్లిం ఐక్య ప్రదర్శనం

హిందూ ప్రెస్‌లో వర్కర్లు బర్తరఫు

మదనపల్లిప్రాంతంలో ప్లేగు వ్యాపకం

ద్వితీయ బాపట్లతాలూకా కమ్యూనిస్టు మహాసభ

ద్వితీయ ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు మహాసభ

విజ్ఞప్తి

భారత రైతుల నిత్యదారిద్ర్యానికి బ్రిటిష్‌వాళ్ల కృత్రిమపరిపాలనే కారణం

ఈ చెంప కొడితే ఆ చెంప యివ్వడం సజ్జనునివద్దేకాని, దుర్జనునివద్ద పనికిరాదు

తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టు మహాసభలో ఉపన్యాసాలు

మండపేట, జనవరి 1

చరిత్రయమైన రైతు ఉద్యమంగల రామచంద్రపురంతాలూకా మండపేట గ్రామములో తూర్పుగోదావరిజిల్లా ప్రథమ కమ్యూనిస్టు మహాసభ జరిగింది. 28 వ తేదీనుంచి 29 వ తేదీవరకు ప్రతినిధుల సమావేశాలు ...



మాకినేని బసవపున్నయ్యగారు

కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు, రాష్ట్ర కాంగ్రెసు సభ్యులు అయిన పిడతల రంగారెడ్డిగారు తా॥ ఆహారకమిటీ సభ్యులుగాకూడ ఉంటున్నారు. వీరు తన స్వగ్రామమైన అనుమలవీడుకు చెందిన చురిమెళ్ళ, మదారుపల్లి, అనుమలపల్లె, చోళ్ళవీడు గ్రామాలలోని రిటైల్ కిరసన్ డీలర్పును 12 మైళ్ళ దూరములోనున్న కంభానికి మార్పించారు. ఆ కోటానేమో తన యిష్టంవచ్చిన గ్రామాలకు - అనుమలవీడుకు 8 డబ్బాలు, ఆకివీడుకు 11 డబ్బాలు, రాచర్లకు 8 డబ్బాలు హెచ్చు చేయించుకున్నారు.

పైగ్రామాలవారు కంభంనుంచి కిరసిన్ తెచ్చుకోవాలంటే చాల వ్యయప్రయాసలకులోనుగా వలసి వస్తుంది. ...

గ్రామకమిటీలలో స్వార్థపరుల పెత్తనం

కంట్రోలు వస్తువుల పంపకంలో పక్షపాతం

దూమకుంట గ్రామానికి మూడునెలల నుండి కిరసనాయిలు రావడంలేదు. నెలకు 3 డబ్బాలు కోటావస్తున్నా హోల్‌సేల్ డీలరు తనకుకావల్సిన వారికి మాత్రమే యిస్తూ మిగతాది బ్లాక్‌మార్కెటులో అమ్ముకుంటున్నారు. అధికారులు ఈవిషయమై చర్యతీసుకోవాలి అని శ్రీ పెద తిమ్మప్పగారు వ్రాస్తున్నారు.

... కమిటీ సభ్యులు, కాంగ్రెసువారు తీసుకొని గుడ్డ యివ్వకుండా "గాదితో చెప్పుకోండి" అంటు నా తిట్టి కొట్టబోయారు. అని గ్రామ కమిటీ సభ్యులు జంపన పాపా ... వ్రాస్తున్నారు.

కాంగ్రెసుకు ఓటివ్వలేదట! గుడ్డయివ్వరట!!

దొంగపెత్తతో కోటా అపహరణ

గవర్నరు మెహర్బానీకై గిడ్డంగులలో ధాన్యం రాసులు

తిండి గింజలకై ప్రజల దీవాలాపాలు

మన స్వాతంత్ర్య సమరంలోని అంతర్భాగమే వీట్-నామ్ పోరాటం

వీట్-నామ్‌కు భారత నాయకుల సానుభూతి

ఢిల్లీ, జనవరి 4

...ంగ్రెస్ అధ్యక్షుడు కృపలానీ వీట్-... పరిస్థితులపై యీక్రింది ప్రకటన ...

...వీట్-నామ్‌ను గురించి వచ్చే వార్తలు ...శనకరంగా వున్నాయి. తమ స్వాతం... ఎక్కువగా ప్రేమించే ఫ్రెంచివారు ప్రజల స్వాతంత్ర్యాన్ని అపహరించ... ...ం విచారకరం."

...తవల ఫ్రెంచి ఎన్నికలలో విప్లవ ... గెలిచినందుకు సంతోషించాము. ...ంగనీతిలో మార్పు వస్తుందనుకున్నాము. ... అయినా ... బ్లలో వెళ్లుతున్నవారు, సోషలిస్టులు, ...స్టులు అంతా సామ్రాజ్యవాదులే ...ని కృపలానీ మాట్లాడారు. కృపలానీ ఇలా అన్నారు:

ఫ్రెంచి ప్రజలపట్ల మనకు స్నేహ ...మైన అభిమానం వుంది నాజీలవారిపై ...కమణ గావించినపుడు మనసానుభూతి ...ల్లవుంది. కాని, ఈనాడు ఫ్రెంచి ...రాజ్యవాదులతో పోరాడుతున్న వీట్-...ల్ల మా సానుభూతి తెలియ జేస్తు...

...పాక బలంతో మరోదేశాన్ని పరిపా...లేకం, తమ అంతరంగిక సమస్యలలో ... అభివృద్ధి కరమైన లేక, ...ంధాను అనుసరించి ..., ...ం పాలిత దేశాల క్షేమాలను కాపాడ... చిన్నా పెద్దా అనే భేదం లేక అన్ని ...కు స్వాతంత్ర్యం వస్తే తప్ప ప్రపం... శాంతి, క్రమబద్ధమైన అభివృద్ధులలిం... ...సియా ప్రజల న్యాయమైన ... వాంఛను, ఆయుధ బలంతో ... చేయ్యటుతే, అప్పుడుగాకపోతే మరి ... యినా, గతయుద్ధంకంటే భయంకర... ...టో యుద్ధం తప్పదు. దానికి ...గ్రరాజ్యాలు తమ అధికారాన్ని ...గించుతారో, దానివల్ల వాటిపై ... శత్రువు ఆక్రమించి పరాధీన ...చిన్నప్పుడు తాము చెప్పిన ప్రవచనా... ఈనాడు ఫ్రెంచివారు మరచిపోయి... ఈనాడు స్వాతంత్ర్యం అనుభవించు... ...ప్రజలు తమ ఒకరి శక్తివల్లనే ...యుక్తి లభించలేదనీ హిట్లరుకు ... ప్రపంచ అభ్యుదయ శక్తులన్నీ ...ంవల్లనే లభించిందనీ మరచిపో... ఈనాడు హిట్లర్ చచ్చిపోయినా, ...ం పొందిన దేశాలలో హిట్లర్ భావాలు ...పోయినట్లు తోస్తుంది."

...ఎ కమ్యూనిస్టుపార్టీ మొదటినుండి ...మ్ ప్రజల తరఫున నిలబడింది. ... ప్రకటనయే అందుకు ప్రబల ...

"వాళ్ళు, ముఖ్యంగా ఫ్రెంచి సామ్రాజ్య..." ...యంతులవారూ, గుత్తవ్యాపారస్తులూ ఇంతో చైనా తమ చేతుల్లోంచి జారిపోవడం చూచి ఓపుకోలేకపోయారు.

"వారు, బహూశిఙ్లగా మార్గం ఆలోచించారు. శాంతి పద్ధతులతో వీట్‌నామ్ ప్రజలను అణచి, ఫ్రెంచి శాస్త్రవేత్తలూ, విజ్ఞానవేత్తలూ, ప్రజలందరూ ఖండించిన వలసదేశ పీడనను తిరిగి వారినెత్తిమీద రుద్దడమే వీరు ఆలోచించిన మార్గం.

"ఫ్రెంచి, వీట్-నామ్ ప్రజల అమూల్య రక్తాన్ని చిందించడం మానండి అని వీట్‌నామ్ అధ్యక్షుడు ఆవేదనతో సందేశం ఇస్తే, 'అదంతా మోసపు మాటలు,' అని దుమ్మెత్తి పోయడానికి ఈ పెద్దమనుషులు సాహసించారు. కాని, నిజానికి ఫ్రెంచి ప్రజలకు తెలుసు. ఇండో చైనాలో, లోగడ జపాను దురాక్రమణదారులను, విచీద్రోహులను ఎదిరించి వీట్-నామ్ దేశభక్తులూ, ఫ్రెంచి గెరిల్లాలూ భుజంభుజం కలిపి పోరాడారు. అలాంటి వీట్-నామ్ ప్రజలపట్ల అనుసరించవలసిన మార్గం యుద్ధం కాదని ఫ్రెంచి ప్రజలకు తెలుసు.

"లోగడ, విచీ ప్రభుత్వపు పద్ధతులనే అనుసరించబోతే సిరియా, లెబనాన్‌లలో ఏమయిందో, ఫ్రాన్సు పరపతి ఎంతపడిపోయిందో ఫ్రెంచి ప్రజలు మరచిపోలేదు.

"మళ్ళీ అలాంటి దుస్సంఘటనే జరగాలని ఫ్రెంచి ప్రజలు కోరడంలేదు.

"శాంతియుత సంప్రతింపులకు అవకాశం దాటిపోలేదనికూడా వారికి తెలుసు. చేసుకున్న ఒడంబడికలను కాలదన్నబోతే చిక్కులు తప్పవనే గుణపాఠాన్ని ఈ సంఘటనలు ఫ్రెంచిసామ్రాజ్యవాదులకు నేర్పుతున్నాయి. లోగడ కుదుర్చుకున్న ఒడంబడిక షరతులను చిత్తశుద్ధితో అమలు జరిపితే ఇప్పటికయినా వీట్-నామ్-ఫ్రాన్సు ప్రజలిద్దరికీ శ్రేయస్కరము. ఫ్రెంచి ప్రజాతంత్రం యొక్క పరువు నిలబెట్టగల ఒడంబడిక ఇదొక్క గలదని ఫ్రెంచిప్రజల నమ్మకము."

వలంటీరు సేనను పంపాలి

శరత్‌బోసు విజ్ఞప్తి

కలకత్తా జనవరి 4

వేలకొలది భారతీయ యువకులు వీట్-నామ్ రిపబ్లిక్ సైన్యాల పక్షాన పోరాడటానికి వలంటీర్లుగా చేరాలని విజ్ఞప్తిచేస్తూ శరత్ చంద్రబోస్ ఇలా అన్నారు.

"ఇండియా ఆసియాల భవిష్యత్తు ఈనాటి వీట్-నామ్ యుద్ధరంగంలో నిశ్చయింపబడు తోంది. ఇండో-చైనాలో యుద్ధం అతి క్లిష్ట దశలో ప్రవేశించింది. బాల్యదశలోనున్న వీట్-నామ్ రిపబ్లిక్‌ను అణచి నాశనంచేసి, తమ వలసరాజ్య ఆధిపత్యాన్ని తిరిగి నెలకొల్పాలని ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ప్రయత్నించుచున్నారు.

"ఇండో-చైనా సంగ్రామం, కేవలంఆదేశ ప్రజల స్వాతంత్ర్య సంగ్రామం మాత్రమే కాదు. అది యావదాసియా ప్రజల పోరాటంలో అతిప్రధానమైనభాగం.

"వీట్-నామ్ భవిష్యత్తో కొంతవరకు ఇండియా భవిష్యత్తుకూడా కలిసివుంది. యావత్ ఆసియా స్వాతంత్ర్య దృష్టిలో ఉంచుకొన్నప్పుడే భారతదేశ స్వాతంత్ర్యానికి అర్థం ఉంటుంది. మన భవిష్యత్ భద్రతకు హామీ, ఆసియా అంతట సామ్రాజ్యవాదులను నాశనం చేయుటమే అందుచేత, వీట్‌నామ్ ప్రజలు తమ స్వాతంత్ర్యం కోసం జరుపుతున్న వీరోచిత యుద్ధంపట్ల మనం ఉపేక్షవహించి ఊరుకోలేము. ఒట్టి సానుభూతి, మంచిమంచి తీర్మానాలూ నిష్ప్రయోజనం. కార్యాచరణ కావాలి. ఇండియా, ఆసియాల భవిష్యత్తు వీట్‌నామ్ యుద్ధరంగంలో నిశ్చయింప బడుతోంది. అందుచేత ఆసియా స్వాతంత్ర్యసిద్ధికై భారతీయ యువకులు వీట్‌నామ్ యువకులతో చేయిచేయికలపాలి. రక్తం ధారపోయాలి. ...

"ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడుతున్న వీట్‌నామ్ ప్రజలకు భారతీయకార్మికుల నైతిక సహకారమేగాక, అవసరమైతే ఆచరణలో కూడ సహకారం వుంటుంది" అని ఆల్‌ఇండియా ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మృణాళ్‌కాంతి బోస్ ప్రకటించారు.

... సేనలతోకలసి పోరాడటానికి వాలంటీర్లుగా చేరతారని ఆశించుచున్నాను.

భారత కార్మికుల ప్రతిన

కలకత్తా, జనవరి 3

వలసమంత్రి బెదరింపు

పారిస్, జనవరి 4

ఫ్రెంచివలసమంత్రి మౌటెట్, హనోయి నుండి వెళ్ళిపోతూ పత్రికా విలేఖరులతో ఇలా అన్నారు:

అనే నగరంవద్ద ఒక డచ్చి సైనిక దళం, ఈనిర్ణయానికి భంగకరంగా సరిహద్దునుదాటి వెళ్ళింది. వెంటనే అక్కడి ఇండొనీషియా సరిహద్దు రక్షకదళం వారిపై తుపాకులు ప్రేల్చింది. దానితో రెండుపక్షాలకు ఘర్షణ ప్రారంభమయింది. ఇంతలోనే అక్కడి డచ్చిసైనికాధికారివచ్చి ఇండొనీషియా అధికారులను కలుసుకొని, జరిగిన దానికి క్షమాపణ తెలుపుకున్నాడు.

ముందు జాగ్రత్త కోసం ఇండొనీషియా వారు అక్కడ కొన్ని అదనపు సేనలను వుంచారు.

కొటమాసోమ్ అనే ప్రదేశాన్ని కూడా డచ్చి సేనలు, అక్రమంగా ఆక్రమించుకున్నాయి.

ఆల్బేనియాతో బ్రిటను గిల్లికజ్జాలు

న్యూయార్కు, జనవరి 3

అక్టోబరులో కొన్ని బ్రిటిష్ యుద్ధనావలు ఆల్బేనియా ప్రజారాజ్యానికి చెందిన సముద్రంలోకి అక్రమంగా ప్రవేశించాయి. అప్పుడు అక్కడ మందుపాతరలు తగిలి రెండునావలు పాడైపోయాయి. వాటికి తగిన నష్టపరిహారంఇచ్చి, క్షమార్పణ కోరుకుంటారాలేదా అని బ్రిటిషు సామ్రాజ్యవాద ప్రభుత్వం ఆల్బేనియానుబెదరిస్తూ డిసెంబరు 9 న ఒక తాఖీదుపంపింది.

తమ సముద్రంలోకి అక్రమంగా జొరబడిన ఆనావల నష్టానికి తామేమాత్రం బాధ్యులము కాము అని ఆల్బేనియా జవాబు పంపింది.

ఇప్పుడు ఈవిషయాన్ని భద్రతామండలిముందు పెట్టి నిశ్చయించుకున్నారంటూ బ్రిటిష్ ప్రభుత్వం రష్యా, అమెరికా, ఫ్రాన్సు ప్రభుత్వాలకు తెలియజేసింది.

ప్రెంచి ప్రజలు వీట్-నామ్‌తో శాంతి కోరుతున్నారు

ఫ్రెంచి కమ్యూనిస్టు పత్రిక ప్రకటన

...ట్-నామ్‌పై ఫ్రెంచి సామ్రాజ్యవాదు... ...ండిస్తూ ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ...ల్ కమిటీ పత్రిక అయిన "హ్యూమ..." ...ఇలా వ్రాసింది:

...ండో-చైనాలో వీట్-నామ్ ప్రజల ... ఫ్రెంచి సైనికుల రక్తము ...వలగట్టడము, అక్కడ యుద్ధ... ప్రేరేపించినవారికి ఆప్రధానమైన ...

...యుద్ధాలను యింకా తీవ్రంచేసే ...దాన్ని వారు విశృంఖలంగా సాగిస్తు... అభివృద్ధి నిరోధకుల పత్రిక అయిన ..." పద్ధతాని సంతోషంతో "ఇక శాంతి ...ంపులకు అవకాశంలేదా" అని తన ...

చల్లపల్లి హైస్కూల్లో విద్యార్థుల అరెస్టులు

చల్లపల్లి, జనవరి 4

కాలపరిమితిలేకుండా మూయబడిన చల్లపల్లి హైస్కూలు జనవరి 2న పుదయం 12 గంటలకు తెరవబడింది విద్యార్థి ఫెడరేషన్ సభ్యులు యథావిధిగా సమ్మెసాగిస్తూ పికెటింగు చేశారు.

అప్పటికి విద్యార్థి కాంగ్రెసు నాయకత్వం లొంగిపోయింది దీనివల్ల పోలీసులకు అదునుచిక్కింది. డిప్యూటీ కలెక్టరు సర్కిల్ ఇన్‌స్పెక్టరు. పోలీసుదళందిగారు. పికెటింగు చేయువారిని "శాంతియుతంగా" లాగివేస్తే తాము స్కూల్లోకి వెళ్ళుతామని విద్యార్థి కాంగ్రెసు నాయకుల పోలీసులతో అన్నారు. 2 గంటలవరకు పికెటింగు శాంతియుతంగాను జయప్రదంగాను సాగింది. ఓర్వలేని పోలీసులు బాలురను బాలికలను - పికెట్ చేస్తున్న మొత్తం 14మందిని బలవంతంగా దారుణంగా ...

పరమాణుశక్తి పరిశోధన ఇండియాలో కూడ జరగాలి

ప్రజల శ్రేయస్సుకై దాన్ని వినియోగించాలని నెహ్రూ

ఢిల్లీ, జనవరి 4

ఇక్కడికి 5 మైళ్ళ దూరంలోవున్న ఫ్యూసానేషనల్ ఫిజికల్ లేబరేటరీకి శంకుస్థాపనచేస్తూ, నెహ్రూ యిలాఉపన్యసించారు:

"త్వరలోనే మనం ఒక పరమాణుశక్తి పరిశోధనాలయం స్థాపించుకోవలసియుంది. అటంబాంబులు తయారుచేయడంకాదు మన ఉద్దేశం. భవిష్యత్తులో అటంశక్తి చాల ప్రధానమైనపాత్ర వహిస్తుంది. వైద్యశాస్త్రంలో దాని అమోఘఫలితాలుయిదివరకే కనబడ్డాయి. ఎక్కడైనాసరే మనం దానిసహాయంతో పెద్ద పెద్ద పరిశ్రమలు పెట్టుకోవచ్చు. భూగోళ సరిహద్దులు అటంకాలుగా ఉండవు.

"మన దేశంలో పెద్ద పెద్ద నదులకు ప్రాజెక్టులు, డాములు, బారేజీలు కట్టి, మానవుని సంపద నభివృద్ధి చేయడానికెన్నో స్కీములు తయారవుతున్నాయి. అమెరికాయందలి టెనాసీలోయ ప్రాజెక్టును మించిన స్కీములున్నాయి. అవన్నీ పరించిన నాకు, దేశం ఎంత ఐశ్వర్యవంతం అవుతుందో ఊహించినప్పుడల్లా నా హృదయం ఉద్రూతలూగుతుంది.

అయితే, మనదేశం ఇంత వెనుకబడి ఉండడానికి కారణం ధనాభావంకాదు; నిపుణులు తగినంతమంది లేకపోవడమే. సామ్రాజ్య ప్రభుత్వాలు యుద్ధాలకు సొమ్ము ఖర్చుపెట్టవలసినప్పుడు ధనాభావం కనబడదు; ప్రజల శ్రేయోభివృద్ధి కవసరమైన స్కీములకు మాత్రం ధనాభావం వస్తుంది. ఇండియాలో ఏ స్కీము అయినా, డబ్బులేకపోవడంవల్ల ఆగిపోరాదు.

"ఇక నిపుణుల విషయం. మనదేశంలో చాలమంది యువకులు విశ్వవిద్యాలయాలలో నిపుణులుగా తయారవుతున్నారు. కాని, వారికి అవకాశాలు లేనందువల్ల ఉద్యోగాలు చూచుకోవలసివస్తుంది. అనేకమంది యువకులు ఎందుకూ పనికిరాని పనులు చేస్తూ పొట్టపోసుకుంటున్నారు. అట్టి యువకులందరికి మంచి తరిఫీదు యివ్వాలి. అయితే అందుకు తగ్గ అవకాశాలు కూడా వారికి చూపెట్టాలి.

"మన దేశంలో కావలసినంత సహజ సంపద ఉంది. దాన్ని వినియోగంలోకి తీసుకురావడం ఎలాగ - అనేదే ప్రశ్న. ఇట్టి పరిశోధనాలయాలు బాగా పనిచేసి, నిపుణుల్ని తయారు చేయవలసి యుంది.

"ఇదివరలో శాస్త్రపరిశోధనలు సాంఘిక వ్యవస్థలనే మార్చివేశాయి. చాలవరకు అవు కోని తలంపుగా ఆ మార్పులు జరిగాయి. కాని, నేటి పరిస్థితి వేరు. నేడు మనం ఎన్నో మార్పులు కావాలని తీసుకొస్తున్నాం. మన మార్గంలో ఎన్నో అవరోధాలు ఉన్న మాట నిజమే. కాని, వాటన్నిటిని మనం ఎదుర్కొవలసియుంది.

"దెయ్యాలూ, దేవతలూ అంటే పూర్వం ప్రజలు భయపడేవారు. శాస్త్ర పరిశోధనల వల్ల అమూఢవిశ్వాసాలు చాలవరకు తొలగిపోయాయి. కాని, ఇంకా మూఢనమ్మకాలు చాలావున్నాయి. వాటిని తొలగించడం శాస్త్ర పరిశోధకుల కర్తవ్యం."

పొగాకు కనీసధరల సబ్‌కమిటీ కార్యక్రమం

గుంటూరు టుబాకో మార్కెట్ కమిటీ నియమించిన కనీసధరల సబ్‌కమిటీ 19—12—46 నుండి 23—12—46 వరకు నర్సారావు పేట, సత్తెనపల్లి తాలూకాల్లో పర్యటనం చేసింది వర్జీనియా పొగాకు పండే ప్రాంతాల్లో యీ దిగువ సూచించిన విధంగా పర్యటనం చేయటానికి యేర్పాటు చేయబడింది.

తేదీ	6—1—47	ఉదయం	9	„	ఏటుకూరు (గుంటూరు తా॥)
	„	సాయంత్రం	3	„	ప్రత్తిపాడు „
	„	„	7	„	పెదనందిపాడు (బాపట్ల తా॥)
	7—1—47	„	7	„	పరుచూరు „
	8—1—47	ఉదయం	10	„	ఇంకోల్లు „
	„	మధ్యాహ్నం	1	„	గంగవరం (వం-గోలు తా॥)
	„	సాయంత్రం	6	„	భీమవరం „
	9—1—47	మధ్యాహ్నం	1	„	మేదరమెట్ల „
	„	సాయంత్రం	5	„	త్రోవగుంట „
	10—1—47	ఉదయం	9	„	ఉప్పుగుండూరు „
	„	సాయంత్రం	5	„	నిడమలూరు „
	11—1—47	ఉదయం	9	„	టంగుటూరు „
	„				గుంటూరు (తిరిగి వచ్చుట)
	12—1—47	సాయంత్రం	3	„	గుంటూరులో వ్యాపారస్తుల, మొగుమతిదార్ల సమావేశము

END OF ISSUE